క్లుప్తంగా

నేడు బీఆర్ఎస్ సంబరాలు

మక్తల్/కృష్ణా/నర్వ: మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించే బీఆర్ఎస్ సంబరాలకు పార్టీ శ్రేణులు తరలిరావాలని బీఆర్ఎస్ మండల నాయకులు చిన్నహన్మంతు, మీడియ ఇన్‌చార్జి ఈశ్వర్‌యాదవ్ కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపాలనే ప్రయత్నాన్ని విరమించుకున్నందుకు ఈ సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

చెరువుల్లో చేపపిల్లల విడుదల



ధన్వాడ: మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మంగళవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఒక లక్ష తొమ్మిదివేల చేపపిల్లలను మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి విడుదల చేశారు. అంతకుముందు ఆయన మత్స్యకార సంఘం సభ్యులతో కలిసి గంగమ్మ తల్లికి పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ మత్స్యకార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, చేప పిల్లలను సక్రమంగా పెంచి లాభాలు అర్జించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మంతు, ఏడీ రహిమన్, నర్సింహులు నాయుడు, రామచంద్రయ్య, లక్ష్మణ్‌గౌడ్, మాధవరెడ్డి, బాలరాజు, వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆయుర్వేద దినోత్సవం

కోస్గి: గుండుమాల్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని పీహెచ్‌సీలో ఆయుర్వేద దినోత్సవం నిర్వహించినట్లు పీహెచ్‌సీ ఆయుర్వేద వైద్యుడు వెంకటస్వామి తెలిపారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఆయుర్వేద వైద్యం అవశ్యకత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి కిష్టమ్మ, సూపర్‌వైజర్ మణిమాల, హెల్త్ అసిస్టెంట్స్ రవికుమార్, శ్రీనివాస్, సత్య కుమార్ పాల్గొన్నారు.

ధన్వంతరి నారాయణస్వామి జయంతి

మక్తల్: మండలంలోని భూత్పూర్‌లో ధన్వంతరి వైద్య నారాయణస్వామి జయంతిని మంగళవారం మండల నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు.. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాండు, నర్సింహులు, చిన్న నర్సింహులు, కిష్టప్ప, పెద్ద నర్సింహులు, నర్సింహ, చిన్న బాలయ్య పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మాగనూర్: మండల పరిధిలోని అడవిసత్యరం గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి మంగళవారం తెల్లవారు జామున ట్రాక్టర్‌తో పెద్దవాగునుంచి అదే గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మార్గమధ్యంలో పెట్రోలింగ్‌కు వెళ్లిన డయాల్ 100 సిబ్బంది నర్సింహులు, ఖాజా పాషా అనుమానం వచ్చిన ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా ఇసుక ఉండటంతో వెంటనే ట్రాక్టర్‌ను పోలీస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై కానిస్టేబుల్ నర్సింహులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ అశోక్‌బాబు డ్రైవర్ రాజశేఖర్‌రెడ్డిపై కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు.

భవన నిర్మాణానికి నిధులు మంజూరు

మరికల్: మండల కేంద్రంలో నిలిచిన ముదిరాజ్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సీడీఎఫ్ కింద నిధులు మంజూరైనట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో భవనం సగం పనులకు మాత్రమే పరిమితం కావడంతో నిధులు లేక పనులు నిలిచిపోయిందన్నారు. ఈ విషయాన్ని నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే నిధుల కింద రూ. 4.50 లక్షలను విడుదల చేయించామన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, హరీష్, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

వేగంగా రహదారి పనులు

అమరచింత: మండలంలోని చంద్రగఢ్ స్టేజీ నుంచి నందిమళ్ల వరకు బీటీ రహదారి పనులు వేగంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ తెలిపారు. నందిమళ్ల రహదారి పనులకు రూ.1.40కోట్లు మంజూరు చేయడంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ చూపారన్నారు. మంగళవారం నందిమళ్ల గ్రామ కచ్చ రహదారిని ఆయన పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించినా.. వెంటనే నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఆయూబ్ ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత



మరికల్లో పెరటికోళ్లను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ కొండన్న



ధన్వాడలో కోళ్లను పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి

మరికల్: ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తుందని ఎంపీడీఓ కొండన్న అన్నారు. మంగళవారం మండలంలోని మండల స్త్రీశక్తి భవన ఆవరణలో మహిళా సంఘాలచే పెరటికోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. బ్యాక్ యార్డు పౌల్ట్రీ పెరటి కోళ్లను మహిళా సంఘాల ఆధ్వర్యంలో దాదాపు 1500 కోళ్లను పంపిణీ చేశారు. వివిధ కార్యక్రమాల ద్వారా ఆదాయ సముపార్జన చేపట్టి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రుణాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి స్వాతి, కో–శాధికారి జ్యోతి, ఇతర మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ధన్వాడ: మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మహిళా సమఖ్య భవనంలో మహిళా సంఘాలకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ మేరకు.. మండలంలోని మహిళా సభ్యులకు దాదాపు 1800 కోళ్లను పంపిణీ చేశారు. ఇట్టి పెంపకంపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మంతు, రామచంద్రయ్య, లక్ష్మణ్‌గౌడ్, మాదవరెడ్డి, తహసీల్దార్ సింధుజా, ఎంపీడీఓ సాయి ప్రకాష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది..

నారాయణపేట రూరల్: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని డీఈఓ ఎండీ అబ్దుల్ ఘని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో జీహెచ్‌ఎంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న వేణుగోపాలను ఆయన మంగళవారం సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, తన జీవితాన్ని ఉపాధ్యాయ వృత్తికే అంకితం చేయడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని, శేష జీవితాన్ని సేవా కార్యక్రమాలకు, విద్యారంగా అభివృద్ధికి సమయం కేటాయించి సమాజంలో మార్పు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, డీఎస్ఓ భాను ప్రకాష్, ఎంఈఓ బాలాజీ, కృష్ణ గౌడ్, జీహెచ్‌ఎంలు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, రవీంద్ర కుమార్, డాక్టర్ శిరీష్ కుమార్, కృష్ణమూర్తి, వెంకటమ్మ, కీర్తన, వాణి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి

నారాయణపేట రూరల్: మండల కేంద్రంలోని అప్పక్పల్లి గ్రామ శివారులో మారుతి మిల్‌లో మంగళవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివరెడ్డి హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా అవసరమైన మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హన్మంతు, డైరెక్టర్లు శరణప్ప, వెంకటయ్య, మార్కెట్యార్డు సెక్రటరీ, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని ఖాజీపూర్, చెన్నారెడ్డిపల్లి, అప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, వివిధ శాఖలు అధికారులు ప్రారంభించారు. ఏ గ్రేడ్ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ. 2,320, బీ గ్రేడ్ రకం రూ.2,300 అందజేయనున్నట్లు ఐకేపీ ఏపీఎం నారాయణ తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసినా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు... ఎంఎంసీ చైర్మన్ భీములు, ఎంపీడీఓ నర్సింహారెడ్డి, ఎంపీఓ రామన్న, పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు చెక్కు అందజేత



నర్వ: మండలంలోని యాంకి గ్రామంలో మంగళవారం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులు రూ. 70వేలు పోగుచేసి చెక్కును ఎస్ఐ కురుమయ్య అందజేశారు. ఈ మేరకు.. ఎస్ఐ మాట్లాడుతూ... సీసీ కెమెరాలను గ్రామంలో ఏర్పాటుచేస్తే ఏవైనా గొడవలు జరిగినా, రాత్రి సమయాల్లో దొంగతనాలు జరిగిన సీసీ కెమెరాల ఆధారంగా పట్టుకోవచ్చన్నారు. కెమెరాల ఏర్పాటుతో క్రైమ్‌రేట్ తగ్గించడంతోపాటు నేరాలను అదుపులోకి తీసుకొచ్చి, నియంత్రివచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మకు పూజలు



మరికల్: మండల కేంద్రంలోని పెద్దచెరువు వద్ద కట్ట మైసమ్మ అమ్మవారికి మత్స్యకార సంఘం నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు.. అమ్మవారికి పూజలు చేసి చెరువులో చేపపిల్లలను వదులుతామన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీనివాస్, ఆంజనేయులు, నారాయణ, నర్సింహులు, రాము తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

ఊట్కూరు: ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్‌కు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారని చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిరుపేదలైన పంచాయతీ కార్మికులకు ఇళ్లు మంజూరుచేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చెన్నప్ప, శశాంక్, హన్మంతు, నాగేష్, రవిందర్, శివ, వెంకప్ప, కనకప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ధనుంజయగౌడ్

ఊట్కూరు: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ ధనుంజయగౌడ్ అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన ఫార్మెట్ ఆధారంగా ఇంటింటికి వెళ్లి కుటుంబ యజమానులతో మాట్లాడి.. సర్వేను తప్పులు లేకుండా చేపట్టాలని సూచించారు. ఈ సర్వే ఆధారంగా భవిష్యత్‌లో కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్, చైతన్య, శ్రీనివాస్‌రావు, రాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక



మద్దూరు: ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో మద్దూరుకు చెందిన భాస్యం పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఎంపికైనట్లు తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో అండర్ 14 విభాగంలో 25కేజీల విభాగంలో కేదార్నథ్, 40 కేజీల విభాగంలో పి. వంశీతేజ, 36 కేజీల విభాగంలో సాయిగణేష్, 48 కేజీల విభాగంలో సూర్య ప్రసన్న, బాలికల కేటగిరిలో శృతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా కార్యదర్శి మహ్మమద్ సలీం, తెలిపారు. అనంతరం విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పేట విద్యార్థిని

నారాయణపేట రూరల్: స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉషూ పోటీలలో నారాయణపేట క్రీడాకారుణి చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. పట్టణంలోని కేశవ్ అకాడమీలో శిక్షణ పొందుతున్న నందిని మంగళవారం మహబూబ్‌నగర్‌లో జరిగిన అండర్19 బాలికల 44కేజీల విభాగంలో చక్కటి ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై అకాడమీ ఉపాధ్యక్షుడు అశోక్, అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు



దామరగిద్దలో..

మాగనూర్: మండలంలోని వడ్వాట్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు మంగళవారం గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ మేరకు.. మాజీ సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోవర్ధన్, జీహెచ్‌ఎం గురురాజరావు, అమ్మ ఆదర్శ కమిటీచైర్మన్ పద్మమ్మ, గ్రామస్తులు అంజప్ప, నర్సింహులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సేవలు మరువలేనివి

ఉపాధ్యాయ సేవలు మరువలేనివని నేరడగం మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని నేరడగం ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం శంకరచారి పదవి విరమణకు ముఖ్య అతిథిగా హాజరై సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, శేర్‌కృష్ణరెడ్డి, జనార్దన్, బలరాం, వడ్వాట్ జీహెచ్‌ఎం గురురాజరావు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

దామరగిద్ద: నవ్య సమాజాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని బీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌చందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలలో నూతన ఉపాధ్యాయులను ఆయా పాఠశాలలకు వెళ్లి సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నదానం, శారద, చెన్నప్ప, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందజేత



మాగనూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని హెచ్‌ఎం వినోద్‌కుమార్ అన్నారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. విద్యార్థుల ఇబ్బందులను గమనించి వారికి రాయడం, చదవడంలో ఉపయోగపడే విధంగా తెలుగు మెటీరియల్‌ను అందించాలన్నారు. వీటితో పాటు ఇంగ్లిష్, గణితం మెటీరియల్ మరో రెండు రోజుల తర్వాత అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనునాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మేఘన తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో కొనుగోలు చేయాలి



పేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



కొత్తపల్లి మండలంలో భూనీడ్‌లో

నారాయణపేట రూరల్: రైతులు పండించిన పంటలన్నింటికీ మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వం బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని కోరుతూ.. అక్టోబర్ 30నుంచి నవంబర్ 5వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలో జరిగే ధర్నాకు సంబంధించి కరపత్రాలను మండలంలోని ఆయా గ్రామాల్లో కరపత్రాల పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ మేరకు.. జిల్లా ప్రధాన కార్యదర్శి బి. యాదగిరి మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్ పంటలన్నింటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన రైతులకు మద్ధ ధర అందించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నారాయణ, వెంకట్‌రాములు, భీమేష్, సుభాష్, సలీం, దస్తప్ప పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

పట్టణంలోని (టీయూసీఐ) ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద నవంబర్ 5న హైదరాబాద్‌లో ఆటో వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈమేరకు.. ఆటో కార్మికులను ఉద్దేశించి నాయకులు బి నరసింహ మాట్లాడుతూ.. కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నర్సింహ, సాబేరు, బాలకృష్ణ, వెంకటేష్, బాల్‌రెడ్డి, శేఖర్, మల్లేష్ పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

మద్దూరు: రైతు భరోసా రెండు పంటలకు కలిపి రూ. 15వేలు ఇవ్వాలని కోరుతూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో వచ్చేనెల 2న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు నాయకులు చెన్నారెడ్డి, కొండా నర్సింహులు తెలిపారు. ఇందుకోసం కొత్తపల్లి మండలంలో భూనీడ్‌లో ధర్నా కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కిష్టప్ప, రైతులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

నారాయణపేట రూరల్: పట్టణంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం షీ టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు.. షీటీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య హాజరై ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో షీటీం పోలీసులు, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షుడికి సన్మానం

మరికల్: జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా మరికల్‌కు చెందిన మందిపల్లి వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు.. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో బసంత్, శేఖర్, కృష్ణయ్య, కొడయ్య, రాము, రాజారెడ్డి, వెంకటేష్‌గౌ, నారాయణ, నర్సిములు, జగదీశ్, రవిగౌడ్‌లు పాల్గొన్నారు.



పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

మరికల్: పశువులకాపరులు ముందస్తుగా పశువులకు టీకాలను వేయించాలని జిల్లా టీకాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డాక్టర్ రషిద్, బండ ఈశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పశువులకు వేస్తున్న గాలికుంటు టీకాలను వారు పర్యవేక్షించారు. ఈ మేరకు.. మండలంలో పశువులకు వేసిన టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గడువులోగా టీకాలు వేయాలని పశువైద్యసిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి మహదేవ్, సిబ్బంది వాసుదేవుడు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



టీకా వేస్తున్న టీకాల పర్యవేక్షణ అధికారి రషిద్